


KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే

# వార్త

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 258 | గురువారం 04 జూన్ 2026 | పేజీలు 8 | వెల : 05

# జీవన విధానంలో యోగాంధ్ర

**14 రోజులపాటు రాష్ట్రంలో కార్యక్రమాలు: సీఎం చంద్రబాబు**

**యోగాంధ్ర 2026 కార్యక్రమం సైతం కోటి మందికి తగ్గకుండా చేయాలని నిర్ణయించిన సీఎం**

**ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్ యోగా ఫర్ హెల్తీ ఏజ్ అని వెల్లడించిన చంద్రబాబు**

**అనారోగ్య సమస్యలకు యోగా ఉత్తమ సాధనమన్న సీఎం**

**“ప్రతీ ఒక్కరూ నిత్య సాధనంగా యోగాను అవలంబించాలి.**

**అమరావతి**

ప్రజలు వైఎస్సార్సీపీ గుర్తింపు రద్దు చేసే రోజు దగ్గరలోనే ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యక్రమం అడ్డుకోవడాన్ని ఆయన తప్పుపట్టారు. యోగాంధ్రను జీవన విధానంలో భాగం చేసేందుకు ప్రతీఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఈ ఏడాది “యోగాంధ్ర ఫర్ హెల్తీ ఏజింగ్” థీమ్‌తో కోటి మందిని భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా ఈ నెల 7 నుంచి 21 వరకూ 14 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాన కార్యక్రమం అమరావతి వేదికగా కృష్ణానది ఒడ్డున పశ్చిమ బైపాస్‌ను 25 వేల మందితో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాంధ్ర 2026కు ప్రజా చైతన్యం, ప్రజా సహకారం ఎంతో అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలకు యోగా ఉత్తమ సాధనమన్నారు. పాఠశాల నుంచీ స్వర్ణ వార్డు వరకూ ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అమరావతి అందాలను ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి చాటుతామని వివరించారు. రాష్ట్రంలో 10 లక్షల మంది యోగా సాధకుల్ని తయారు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. మొత్తం 21 వ్యాధులకు యోగాసనాల వీడియోలను ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు రూపొందించారన్న ఆయన, సోషల్ మీడియాలో ఈ వీడియోలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. సందేహాలకు సంబంధించి 8142404888 కాల్ సెంటర్ ద్వారా సమగ్ర సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. సంజీవిని పథకంలో యోగాను అనుసంధానం చేస్తామన్నారు. ధ్వంసం గొడ్డలి పార్టీ విధానమని చంద్రబాబు మండిపడ్డారు. బ్రిడ్జి స్పోర్ట్స్ పై కనీస అవగాహన లేకుండా గొడ్డలి పార్టీ నేతలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరుంది, పేపర్ ఉంది, పేటీఎమ్ బ్యాచ్ ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు చేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. డీఎస్సీపై విషప్రచారంతో యువతలో గందరగోళం సృష్టించే యత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏ అభివృద్ధి కార్యక్రమంపైనైనా విధ్వంసం మాదిరి చిల్లులు పెడతామంటే కుదరదన్నారు. తెలంగాణలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యక్రమం అడ్డుకోవడం సరికాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికి ప్రజల్లో చైతన్యం తీసుకురావటం తప్ప - మిగతా3లో



## విద్యార్థులకు గుడ్‌న్యూస్

- వాళ్లందరికీ రూ.10 లక్షలు
- తొలి కేబినెట్‌లో సీఎం సంచలన నిర్ణయాలు!
- డీకే శివకుమార్ నాయకత్వంలో తొలి మంత్రివర్గ సమావేశం
- కీలక ప్రకటనలు చేసిన కొత్త ముఖ్యమంత్రి డీకే శివకుమార్!

# గ్రహణం పట్టిన రోడ్లకు మహర్దశ



- వైసీపీ హయాంలో రోడ్లు సరిగా లేక ఐదేళ్లూ నరకం చూసిన ప్రజలు
- రోడ్లను బాగు చేసేందుకు రూ. 861 కోట్లు ఖర్చు
- మరో రూ. 2,500 కోట్లు కేటాయింపు
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**అమరావతి**

వైసీపీ హయాంలో ఐదేళ్లూ గ్రహణం పట్టిన రోడ్లకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ కల్పించినట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనారన్‌రెడ్డి వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వంలో 5 ఏళ్ల పాటు రాష్ట్రంలో రోడ్లకు గ్రహణం పట్టింది.. దీంతో గుంతల -- గోతుల రహదారులతో ప్రజలు నరకయాతన అనుభవించారు. మెరుగైన రహదారుల నిర్మాణం పారిశ్రామిక ప్రగతితో పాటు, సమగ్రాభివద్ధి, పెట్టుబడుల - మిగతా3లో

## బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది గిరిజన వ్యతిరేక మనస్తత్వం.



- ఆదివాసీల హక్కులను హరించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ యత్నిస్తున్నాయ్
- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు గిరిజనుల పట్ల వ్యతిరేక మనస్తత్వం ఉంది
- గిరిజనుల ప్రాణాధారమైన జల్, జంగల్, జమీన్ హక్కులను హరిచేందుకు ఆ రెండు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు



## ‘సెక్షన్ 301’ విషయంలో యూఎస్‌తో చర్చలు జరుపుతున్నాం

- అమెరికా టారిఫ్‌ల ప్రతిపాదనల వేళ భారత్
- వెట్టిచాకిరి నిర్మూలనలో విఫలమైన 60 దేశాలపై అదనపు సుంకాలు విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ ప్రతిపాదన
- దీనిపై స్పందించిన భారత్
- సెక్షన్ 301 ప్రొసీడింగ్స్ విషయంలో యూఎస్‌తో చర్చలు జరుపుతున్నామని వెల్లడి

# విద్వేషాలకు ముగింపు పలకాలి

- అభివృద్ధి గురించి ఆలోచించకుండా విద్వేషాలు రెచ్చగొడుతున్నారు: పవన్
- పొట్టి శ్రీరాములు విగ్రహానికి పవన్‌కల్యాణ్ పుష్పాంజలి
- ఆ మహనీయుని బలిదానం కారణంగా ఏపీకి ఉనికి ఏర్పడింది
- వైఎస్సార్సీపీ వచ్చాక రాజకీయాల్లో కులదూషణలు మరింత పెరిగాయని విమర్శ



**అమరావతి**

భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడేందుకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహానుభావులను కుల చట్రాల్లో బంధించటం బాధాకరమని డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణలో ఇప్పటికీ ‘తెలంగాణ’ అనే భావోద్వేగం ఉందని మన రాష్ట్రంలో మాత్రం ఇంకా కులం పరిధిలోనే ఉండిపోయామని తన ఆవేదనను వెలిబుచ్చారు. అమరావతిలోని పొట్టి శ్రీరాములు స్మృతివనం సందర్శించి ఆయన విగ్రహానికి పవన్ కల్యాణ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తమ పార్టీ తరపున - మిగతా3లో

## విమానయాన రంగానికి ప్యాకేజీ

- రహదారులకు భారీగా నిధులు
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు
- రవాణా రంగం బలోపేతానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- 24,249 కోట్ల పెట్టుబడితో 4 ప్రధాన రహదారి ప్రాజెక్టులకు ఆమోదం
- వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



# విద్వేషాలకు ముగింపు పలకాలి



-మొదటిపేజీ తరువాయి

కులాలకు అతీతంగా మాట్లాడేందుకు సేనాగళం పేరుతో కమిటి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏ కులం వారిని అదే కులం వారితో విమర్శించే విధానం పోవాలని వివరించారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడి కులం వెనక దాక్కునే సంస్కృతి వద్దని పవన్ అన్నారు. ఇకపై ఏ అంశాన్నయినా పార్టీ విధానంగానే మా నాయకులు ఎదుర్కొంటారని తెలిపారు. నిరుద్యోగం, అభివృద్ధి గురించి పట్టించుకోకుండా కులాల కుంపట్లు పెరిగాయని, ఈ వాతావరణానికి చెక్ పెట్టాలని జనసేన పార్టీ భావిస్తున్నట్లు చెప్పారు.

తెలంగాణా భూమి పుత్రుల జాగీరు కాదని ఎవరూ అనరని, కానీ అందులోకి రానివ్వమని చెప్పటం పైనే తాను అభ్యంతరం తెలిపానన్నారు. గద్దర్ వంటి వారు ఎప్పుడూ ఇలా ఎవరినీ రావొద్దని మాట్లాడలేదని గుర్తు చేశారు. ఆంధ్రా నాయకులు ఎవరూ వెళ్లి తెలంగాణాలో పోటీ చేయటం లేదని, తెలంగాణా భూమిపుత్రులు పోటీ చేస్తామంటే ఏంటి అభ్యంతరం అని ప్రశ్నించారు. ఇటీవలి పరిణామాల వెనక కుట్ర ఉందని చెప్పలేనని, విద్వేషాలకు ముగింపు పలకాలని భావిస్తున్నట్లు పవన్ చెప్పారు.

**విభజన రాజకీయాలకు స్వస్తి**

కులదూషణలకు స్వస్తి చెప్పాలని సేనాగళం పేరుతో కమిటీ ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. కులం గురించి ఎవరు మాట్లాడినా ఈ కమిటీ పెద్దలే మాట్లాడతారన్నారు. కొందరు నేతలు ఇష్టం వచ్చినట్లు తిట్టి కులం ముసుగులోకి వెళ్తున్నారన్నారు. నిన్నటి వ్యాఖ్యల్లో ముందస్తు వ్యూహం ఏమీ లేదన్నారు. నన్ను 20 ఏళ్లుగా తిడుతున్నారు, వాటిని పట్టించుకోనన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు దారి తీసిందన్నారు. మహానాయకులను కులచట్రాల్లో బిగించడం రాజకీయాల్లో అలవాటుగా మారిందన్నారు. పొట్టి శ్రీరాములు బలిదానం కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు ఉనికి ఏర్పడిందని గుర్తు చేశారు. 2005 తర్వాత కులదూషణలను సున్నిత అంశాలుగా మార్చారన్నారు. వైఎస్సార్సీపీ వచ్చాక రాజకీయాల్లో కులదూషణలు మరింత పెరిగాయని గుర్తు చేశారు.

**వ్యక్తిని నిందించాలి - కులాన్ని కాదు**

ఎవరైనా తప్పు చేస్తే ఆ వ్యక్తిని నిందించాలి తప్ప అతడి కులాన్ని కాదని పవన్ హితవు పలికారు. కొన్నిచోట్ల కులసంఘాల నాయకులు లాభపడుతున్నారన్నారు. అన్ని కులాలు సహకరిస్తేనే నాయకులు అవుతారన్నారు. అభివృద్ధి గురించి ఆలోచించకుండా విద్వేషాలు రెచ్చగొడుతున్నార న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులదూషణలకు చరమగీతం పాడాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

కేటీఆర్ నాకు మిత్రుడు: గద్దర్ కుటుంబసభ్యులు అంటే తనకు చాలా ఇష్టమని పవన్ కల్యాణ్ అన్నారు. పాలసీలపై కేటీఆర్ మాట్లాడి ఉండవచ్చు, ఆయన నాకు మిత్రుడని పవన్ వివరించారు. విభజన రాజకీయాలకు స్వస్తి పలకాలి, ఎవరికీ మంచిది కాదన్నారు. కేటీఆర్, నేను అనేక విషయాలు మాట్లాడుకుంటాం, విభేదాలు ఏమీ లేవని పవన్ తేల్చిచెప్పారు.

ఈ 12 ఏళ్లలో అనేకమంది ఏపీ కాంట్రాక్టర్లు తెలంగాణలో పని చేశారని పవన్ తెలిపారు. ఈ 12 ఏళ్లలో అనేకమంది తెలంగాణ కాంట్రాక్టర్లు ఏపీలో పని చేశారని గుర్తు చేశారు. నా సభకు అనుమతి ఇవ్వడం చిన్న విషయం, అనుమతిస్తే గొడవే వచ్చేది కాదన్నారు. హైదరాబాద్‌లో నాకు ఇల్లు ఉంది, అక్కడ ఉండటం సాధారణమన్నారు. సభ పెట్టుకోవడం అనేది నా హక్కు, దాన్ని కాదనకూడదని హితవు పలికారు. రాష్ట్ర విభజనకు నేను ఎప్పుడూ వ్యతిరేకం కాదన్నారు.

దేశ సమగ్రతపై కాంగ్రెస్ అగ్రనేతలు మాట్లాడాలి: ప్రాంతీయ విద్వేషాలు రగల్చడం రాహుల్‌గాంధీకి మంచిది కాదన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు మాట్లాడాలన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ఏం నేర్చుకున్నారన్నారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే వారు ప్రజలకు ఏం సందేశం ఇస్తారని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ, తమిళనాడులో ప్రాంతీయ భావం ఉందన్నారు. ఏపీ ప్రజల్లో ఉన్న ఉప ప్రాంతీయవాదం సరికాదన్నారు. వైఎస్సార్సీపీకి భయపడితే ఇంతమంది రాజకీయాల్లోకి ఎందుకు వస్తారన్నారు. ఇప్పుడు వారికి 3 జిల్లాలతో కలిసిన రాజధాని కావాలంటే సాధ్యమేనా అంటూ పవన్ ఎద్దేవా చేశారు. అందరూ కలిసి నిర్ణయం తీసుకున్నాక ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాజధానిపై వైఎస్సార్సీపీ నేతల వ్యాఖ్యలు సరికాదన్నారు.

"ఒక్కొక్క కులాన్ని దూషించడం సరికాదు. అందుకే దీనికి చరమాంకం పలకడానికి సేనాగళాన్ని ఏర్పాటు చేయనున్నాం. ఎవరైనా తప్పు చేస్తే ఆ వ్యక్తిని నిందించాలి తప్ప అతడి కులాన్ని కాదు. భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడేందుకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహానుభావులను కుల చట్రాల్లో బంధించటం బాధాకరం.

# పంచాయితీల తర్వాతే మున్సిపాల్టీలు



**విశాఖపట్టణం :** ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. పంచాయితీతోపాటు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పంచాయతీల పాలకవర్గం ముగిసింది. కొత్తగా ప్రత్యేక అధికారులను కూడా నియమించారు. మున్సిపాలిటీలకు సైతం ఆర్డీవో స్థాయి అధికారులు ప్రత్యేక అధికారులుగా వచ్చారు. అయితే ముందుగా పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. రెండేళ్ల పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని కూటమి భావిస్తోంది. ఎన్నికల నిర్వహణకు ఇదే సమయం అని అంచనా వేస్తోంది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సైతం స్థానిక ఎన్నికలకు సిద్ధపడుతోంది. ప్రతిచోట వైసీపీ అభ్యర్థి బరిలో ఉండాల్సిందేనని.. లేకుంటే మాత్రం వైసిపి ఇన్చార్జ్ పై వేటు వేస్తామని జగన్మోహన్ రెడ్డి హెచ్చరించారు. మరోవైపు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నారు.కూటమి ప్రభుత్వపరంగా ఈనెల కీలకం. ముఖ్యంగా ఇదే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారుల భరోసా వంటి పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది. దీంతో ప్రజల్లో సంతృప్తి శాతం పెరుగుతుందని అంచనా వేస్తోంది. మరోవైపు కొత్త పింఛన్లకు సంబంధించిన బిగ్ అప్డేట్ వచ్చింది. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. కొత్త పింఛన్లు మంజూరు చేసి.. ప్రజల్లో మరింత సంతృప్తి సాధించి.. ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో కూటమి ఉంది. అయితే జూలై నుంచి స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.ముందుగా పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 13 వేలకు పైగా పంచాయతీలు ఉన్నాయి. వీటికి ఏప్రిల్ నాలుగు తో పదవీకాలం గడువు ముగిసింది. అప్పటినుంచి ప్రత్యేక అధికారులను నియమించారు. మరోవైపు ఏప్రిల్ నుంచి 16వ ఆర్థిక సంఘం గడువు ప్రారంభం అయింది. పంచాయితీలకు పాలకవర్గాలు ఉంటేనే ఆర్థిక సంఘం నిధులు దక్కేవి. అందుకే ముందుగా పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. వీలైనంతవరకు పంచాయితీలను ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నాలు చేసే అవకాశం కనిపిస్తోంది. కానీ ఎట్టి పరిస్థితుల్లో ఏకగ్రీవాలకు ఒప్పుకోవద్దు అని జగన్మోహన్ రెడ్డి గట్టిగానే చెప్పారు. అయితే క్యాడర్ మాత్రం విముఖత వ్యక్తం చేస్తోంది. స్థానిక ఎన్నికలు అంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. పైగా ఆర్థిక భారం తప్పేలా లేదు. కానీ అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరి చూస్తుంటే తప్పనిసరిగా బరిలో ఉండాల్సిందేనని చెబుతున్నారు. కానీ పార్టీ శ్రేణులు మాత్రం పులివెందుల జడ్పిటిసి ఎన్నికలను గుర్తుచేసుకొని భయపడుతున్నారు.

మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 110 కి పైగా మున్సిపాలిటీలు, 12 కార్పొరేషన్లు ఉన్నాయి. పట్టణాలతో పాటు నగరాల్లో కూటమికి సంతృప్తికర వాతావరణముంది. పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతుండడంతో అక్కడి ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్కడ కూడా కూటమి సత్తా చాటాలని చూస్తోంది. కానీ ఎట్టి పరిస్థితుల్లో ఏకగ్రీవాలు కాకుండా పోటీ చేయించాలన్న ఆలోచనలో వైసిపి ఉంది. కానీ వైసీపీ క్యాడర్ మాత్రం అందుకు సుముఖంగా లేదు. కానీ అధినేత జగన్మోహన్ రెడ్డి పట్టుబడుతుండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పోటీ చేయాల్సి ఉంటుంది.

**పార్టీ కోసం కష్టపడిన వారికే టికెట్లు..!**

ఇటు పార్టీ అగ్రనేతల కామెంట్స్..మరోవైపు ఎస్ఈసీ డెవలప్‌మెంట్స్‌తో..ఏపీలో స్థానిక ఎన్నికల సందడి ఊపందుకుంటోంది. ప్రధాన పార్టీలు క్షేత్రస్థాయి పర్యటనలకు సిద్ధమవుతున్నాయి. పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉండటంతో టీడీపీ ఈ ఎలక్షన్స్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గెలుచుకున్న స్థానాలను తిరిగి కైవసం చేసుకుని పసుపు జెండా రెపరెపలాడించాలని పట్టుదలతో ఉంది. మహానాడు వేదికపైనా స్థానిక ఎన్నికలపై చర్చ జరిగింది. పార్టీ జెండా మోసిన వారికి పోటీ అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేలకు ఆదేశాలు వెళ్లాయంటున్నారు.పార్టీ కోసం కష్టపడిన వారికి కచ్చితంగా టికెట్లు ఇస్తామని సీఎం చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని సంకేతాలిచ్చారాయన. ఇక ఇదే సందర్భంలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూడా స్థానిక ఎన్నికలపై గురిపెట్టారు. ఏకగ్రీవాలు కాకుండా చూడాలని, ప్రతి స్థానంలోనూ పోటీ ఉండేలా అభ్యర్థులను ఇప్పటినుంచే రెడీ చేయాలని లీడర్లకు సూచించారు. దీంతో ఒక్కసారిగా ఏపీలో పొలిటికల్ హీట్ కాక రేక రేపుతోంది.స్థానిక ఎన్నికల్లో టీడీపీ, వైసీపీల మధ్యే గట్టి పోటీ ఉండే పరిస్థితి కనిపిస్తోంది. కూటమిలో జనసేన, బీజేపీకి సీట్లు కేటాయించిన చోట..పరిస్థితులు తమకు అనుకూలంగా ఉంటాయని వైసీపీ భావిస్తోంది. 2021-22లో జరిగిన ఎన్నికల్లో అప్పటి అధికార పార్టీ వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా 80 శాతం స్థానాలను సొంతం చేసుకుంది. ప్రస్తుత ఎన్నికల్లో 100 శాతం స్థానాలను గెలుచుకోవాలని టీడీపీ యోచిస్తోంది. వైసీపీపై రాజకీయ ప్రతీకారం తీర్చుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనసేన కూడా కీలక స్థానాల్లో పోటీ చేసే యోచనలో ఉంది. ఆయా జిల్లాల నుంచి ఆ పార్టీకి చెందిన ముఖ్య నేతలు కీలకమైన వార్డులు, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.మరోవైపు బీజేపీ కూడా తమకు బలం ఉన్నచోట అభ్యర్థులను పోటీలోకి దించేందుకు సిద్ధమవుతోంది. అయితే ఎన్నికలకు దూరంగా ఉండాలా..లేక పోటీ చేయాలా అనే డైలామాలో ఉన్న వైసీపీ ఇక అమీతుమీ తేల్చుకునేందుకు రెడీ అయినట్లు కనిపిస్తోంది. అధికార పక్షంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని భావిస్తున్న ఫ్యాన్ పార్టీ..స్థానిక ఎన్నికల్లో గెలుపు గుర్రాలను రంగంలోకి దించేందుకు సర్వం సిద్ధం చేస్తోందట. రాష్ట్రస్థాయి కీలక నేతల సమావేశంలో స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు జగన్. ముఖ్యంగా ఏకగ్రీవాలు కాకుండా చూడాలని, అలా జరిగితే నియోజకవర్గ ఇంచార్జ్‌ల ఫెయిల్యూర్‌గా భావించాల్సి వస్తుందని ముఖ్యనేతలను హెచ్చరించారు. దీంతో స్థానిక పోరు విషయంలో తగ్గేదేలే అన్న ఇండికేషన్ పంపించారు వైసీపీ అధినేత జగన్.ఉమ్మడి 13 జిల్లాల పరిధిలో దాదాపు 13 వేల 326 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో కొన్నింటికి న్యాయపరమైన చిక్కుల కారణంగా గతంలో ఎన్నికలు నిర్వహించ లేదు. ఇప్పుడు అన్ని పంచాయతీలకు ఎలక్షన్స్ జరిపే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే 660 జడ్పీటీసీ స్థానాలు, 10వేల 47కి పైగా ఎంపీటీసీ స్థానాలకు ఎలక్షన్స్ పెట్టనుండటంతో పల్లెల్లో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతోంది. అలాగే రాష్ట్రంలో 13 కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజన ప్రకారం 920కు వార్డుల సంఖ్య పెరిగింది. 75 మున్సిపాలిటీల పరిధిలో దాదాపు 2 వేలకు పైగా వార్డులు ఉన్నాయి. వీటన్నింటికీ కూడా రెండు విడతల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు స్టేట్ ఈసీ కసరత్తు చేస్తోంది.

## జీవన విధానంలో 'యోగాంధ్ర'

-మొదటిపేజీ తరువాయి

మరోమార్గం లేదన్నారు. ప్రజలకు మంచి చేయటంలో పోటీ పడాలి తప్ప ప్రజల మధ్య విభేదాలు తేవటం సరికాదని హితవు పలికారు. విభజన జరిగి 12 ఏళ్ల సమయం గడిచిపోయిందన్నారు. ప్రజలకు ఎవరు మంచి చేశారన్నది అందరికీ తెలుసునని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ అభివృద్ధిని లాజికల్?గా తీసుకెళ్లాలన్నారు. అనవసరంగా వివాదాలు సృష్టించటం ఎవరికీ మంచిది కాదని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చునని స్పష్టం చేశారు. తానూ ఇటీవల తమిళనాడు వెళ్లి ఎన్నికల ప్రచారం చేసొచ్చానని గుర్తు చేశారు.

**యోగా నెలగా జూన్ మాసం**

యోగాంధ్ర 2026కు రూ. 10 కోట్లను ఖర్చు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. నూనె, ఉప్పు, చక్కెర వంటివి వీలైనంత తక్కువ మోతాదు వాడితే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. డయాబెటిస్ అన్ని రోగాలకు గేట్ వేగా మారుతున్నందున దీనిపై ప్రజల్ని చైతన్యపరుస్తామన్నారు. జూన్ నెలను యోగా నెలగా ప్రకటించుకుని ముందుకెళ్తున్నామని వెల్లడించారు. ఆరోగ్యం-డబ్బులు ఆదాకు యోగా మంచి సాధనం అని స్పష్టం చేశారు. యోగాతో పాటు ప్రకృతి సేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం 20 లక్షల ఎకరాల్లో 20లక్షల మంది రైతులు చేస్తున్న ప్రకృతి సేద్యాన్ని 50 లక్షల ఎకరాల్లో 50లక్షల మంది రైతులకు విస్తరిస్తారని వివరించారు. యోగాంధ్ర 2026పై మంతెన సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో యోగాసాధకులు చేసిన ఓ వీడియో, పోస్టర్లను సీఎం విడుదల చేశారు. "ప్రతీ ఒక్కరూ నిత్య సాధనంగా యోగాను అవలంబించాలి. ఈ నెల 7 నుంచి 21వరకూ కోటి మందిని భాగస్వాముల్ని చేసేలా 14 రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తాం. పాఠశాల నుంచీ స్వర్ణ వార్డు వరకూ ఈ కార్యక్రమం నిర్వహిస్తాం. ఈసారి అమరావతి వేదికగా కృష్ణానది ఒడ్డున పశ్చిమ బైపాస్ పై 25వేల మందితో ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తాం". -చంద్రబాబు, సీఎం

## గ్రహణం పట్టిన రోడ్లకు మహర్దశ

-మొదటిపేజీ తరువాయి

ఆకర్షణకు దారితీస్తుందని బలంగా విశ్వాసించే నాయకత్వం మా ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత 3 దశాబ్దాల్లోదేశంలోనే మెరుగైన రహదారుల నిర్మాణం ఆంధ్రప్రదేశ్ లో జరిగిందంటే... బాబుగారికి మౌలిక సదుపాయాల కల్పన పట్ల ఉన్న మక్కువ, చిత్తశుద్ధికి ప్రత్యక్ష నిదర్శనం. తెలుగుదేశం పార్టీ పాలనలో మన సరిహద్దు రాష్ట్రాలు సైతం ఆంధ్రప్రదేశ్ కు వచ్చి మన రోడ్లను స్టడీ చేసే పరిస్థితి ఉండగా.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో రోడ్లు అవహేళన చేసేలా రాష్ట్రాన్ని దిగజార్చింది వైసీపీ ప్రభుత్వం.2014 -- 19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో రహదారుల అభివద్ధికి రూ. 14,970 కోట్లు కేటాయింపులతోరూ. 12,064 కోట్లు (81%)ఖర్చు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెనువెంటనే రాష్ట్రంలో రోడ్లపై ప్రత్యేకంగా దష్టి సారించారు.. గుంతల రహిత రహదారులే లక్ష్యంగా రూ. 861 కోట్లతో 20,060 కి.మీ మేర రోడ్ల మరమ్మతుల కోసం 2024 నవంబర్ 1 న మిషన్ పాత్ హోల్ ఫ్రీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కేవలం 9 నెలల కాలంలో (మార్చి 2025) రహదారులను తీర్చిదిద్దారు. రూ. 2500 కోట్లతో రహదారుల అభివద్ధి. రహదారుల అభివద్ధి నిరంతర ప్రక్రియనే విషయం గుర్తెరిగిన కూటమి ప్రభుత్వం రెండో ఏడాది సైతం రాష్ట్రాన్ని గుంతల రహితంగా తీర్చిదిద్ది రహదారులను అభివద్ధి చేసేందుకు రూ. 2500 కోట్ల నిధులు కేటాయించి, 6054 కి.మీ మేర 922 పనులను చేపట్టడం జరిగింది.. ఇందులో రూ. 417.30 కోట్ల వ్యయంతో 1,326 కిలోమీటర్ల మేర 221 పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయి, ఇవి ఆగస్టు 2026 నాటికి పూర్తిచేయనున్నాం. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో బెంగళూరు -- కడప -- విజయవాడ 6 లేన్ కారిడార్ ప్యాకేజీ--2 నిర్మాణంలో ఏఅఐ -- రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ సంయుక్తంగా జనవరి 2026 న 2 సరికొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డులను సష్టించాయి. గోదావరి పుష్కరాలకు రూ. 439 కోట్ల అంచనా వ్యయంతో 398 కిలోమీటర్ల మేర 72 అభివద్ధి పనులను చేపట్టనున్నాము. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, కష్ణా, గుంటూరు జిల్లాల్లోని గ్రామాలలో రూ. 926.6 కోట్ల అంచనా వ్యయంతో 444.53 కిలోమీటర్ల మేర 430 సిసి రోడ్లు నిర్మించనున్నాము. ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కష్ణా, గుంటూరు జిల్లాల్లో కాలువ గట్లను ఆనుకుని ఉన్నా, తరచూ పాడైపోయే 165 పనులకు సంబంధించి 540 కిలోమీటర్ల మేర రహదారులను రూ. 757.2 కోట్లతో చేపట్టనున్నాము.

## టార్గెట్ 100

## జగన నయా లెక్కలు

**విజయవాడ :** రాజకీయాల్లో పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు మారడం సహజం. అయితే భారీ విజయాలను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళ్లిన పార్టీలు అనూహ్య ఫలితాలు ఎదుర్కొన్నప్పుడు తమ కార్యాచరణను తిరిగి సమీక్షించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కూడా ఇలాంటి చర్చలే జరుగుతున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల సమయంలో వై నాట్ 175 అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేసిన పార్టీ, ఎన్నికల ఫలితాల్లో కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం కావడంతో భవిష్యత్ వ్యూహాలపై అంతర్గతంగా మంతనాలు ప్రారంభమైనట్లు సమాచారం.ఇటీవల నిర్వహించిన పార్టీ సమావేశాల్లో నాయకుల మధ్య కొత్త ఎన్నికల లక్ష్యాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. గతంలో అత్యంత భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం వల్ల క్షేత్రస్థాయిలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని కొందరు అభిప్రాయపడ్డారు. అందువల్ల వచ్చే ఎన్నికల్లో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పరిమిత లక్ష్యంతో ముందుకు సాగాలని సూచనలు వచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కొంతమంది నాయకులు 175 స్థానాలపై దృష్టి కేంద్రీకరించడం కంటే, గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న సుమారు 100 నియోజకవర్గాలను గుర్తించి ప్రత్యేక వ్యూహంతో పని చేయాలని అభిప్రాయపడినట్లు సమాచారం. బలమైన స్థానాల్లో పార్టీ శక్తిని కేంద్రీకరించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని వారు వివరించినట్లు తెలుస్తోంది.అలాగే ఆయా నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వాన్ని మరింత చురుకుగా మార్చడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం వంటి అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. గత ఎన్నికల అనుభవాల ఆధారంగా బలహీనతలను గుర్తించి వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం అవసరమని నాయకులు అభిప్రాయపడ్డారని చెబుతున్నారు. పార్టీ అధ్యక్షుడు జగన్ తుది నిర్ణయం తీసుకునే వరకు ఈ అంశంపై అధికారిక స్పష్టత వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపైనే ప్రధాన దృష్టి పెట్టాలని నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం.ఇక పార్టీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణ రెడ్డిసమావేశంలో లక్ష్యాల సంఖ్యను తగ్గించుకోవడంపై కాకుండా గెలుపు అవకాశాలను పెంచే మార్గాలపై దృష్టి పెట్టాలని సూచించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించాలంటే ప్రజల మద్దతు, సమర్థవంతమైన ప్రచారం కీలకమని ఆయన అభిప్రాయపడ్డారని సమాచారం.మరోవైపు రానున్న కాలంలో నిర్వహించే ప్రజా కార్యక్రమాలు, ముఖ్యంగా పార్టీ అధినేత చేపట్టనున్న పాదయాత్ర తర్వాత రాజకీయ పరిస్థితులను అంచనా వేసి తుది వ్యూహాన్ని ఖరారు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అప్పటి వరకు అన్ని నియోజకవర్గాల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పార్టీ పెద్దలు సూచించినట్లు సమాచారం. ఎన్నికల లక్ష్యాల కంటే ప్రజల్లో మళ్లీ విశ్వాసాన్ని పెంపొందించుకోవడంపైనే ప్రస్తుతం పార్టీ ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.


# మాకో అవకాశం ఇవ్వండి

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ పదవులపై చాలా మంది ఆశలు పెట్టుకున్నారు. అందులో సీనియర్ నేతలు ఎక్కువ మంది ఈ పదవిని ఆశిస్తున్నారు. కానీ పదవులు తక్కువ.. ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. ఇది టీడీపీ నాయకత్వానికి కొంత ఇబ్బందిగా మారే అవకాశముంది. తాము పార్టీ కోసం పడిన కష్టాన్ని వారు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ ను కలిసి తమ వినతులను సమర్పించారు. తమకు పెద్దల సభలో అవకాశం కల్పించాలని కోరుతున్నారు. కానీ నాయకత్వం మాత్రం రాజ్యసభ స్థానాల విషయంలో ఆచితూచి అడుగులు వేయాల్సిన పరిస్థితి వచ్చింది.వర్ల రామయ్య, యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్ రావు వంటి నేతలు తమకు రాజ్యసభ పదవి ఇవ్వాలని కోరుతున్నారు. **విజయవాడ :** తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ పదవులపై చాలా మంది ఆశలు పెట్టుకున్నారు. అందులో సీనియర్ నేతలు ఎక్కువ మంది ఈ పదవిని ఆశిస్తున్నారు. కానీ పదవులు తక్కువ.. ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. ఇది టీడీపీ నాయకత్వానికి కొంత ఇబ్బందిగా మారే అవకాశముంది. తాము పార్టీ కోసం పడిన కష్టాన్ని వారు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ ను కలిసి తమ వినతులను సమర్పించారు. తమకు పెద్దల సభలో అవకాశం కల్పించాలని కోరుతున్నారు. కానీ నాయకత్వం మాత్రం రాజ్యసభ స్థానాల విషయంలో ఆచితూచి అడుగులు వేయాల్సిన పరిస్థితి వచ్చింది.వర్ల రామయ్య, యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్ రావు వంటి నేతలు తమకు రాజ్యసభ పదవి ఇవ్వాలని కోరుతున్నారు. **విజయవాడ :** తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ పదవులపై చాలా మంది ఆశలు పెట్టుకున్నారు. అందులో సీనియర్ నేతలు ఎక్కువ మంది ఈ పదవిని ఆశిస్తున్నారు. కానీ పదవులు తక్కువ.. ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. ఇది టీడీపీ నాయకత్వానికి కొంత ఇబ్బందిగా మారే అవకాశముంది. తాము పార్టీ కోసం పడిన కష్టాన్ని వారు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ ను కలిసి తమ వినతులను సమర్పించారు. తమకు పెద్దల సభలో అవకాశం కల్పించాలని కోరుతున్నారు. కానీ నాయకత్వం మాత్రం రాజ్యసభ స్థానాల విషయంలో ఆచితూచి అడుగులు వేయాల్సిన పరిస్థితి వచ్చింది.వర్ల రామయ్య, యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్ రావు వంటి నేతలు తమకు రాజ్యసభ పదవి ఇవ్వాలని కోరుతున్నారు.

# పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

**- 17 మంది లబ్ధిదారులకు రూ. 14.59 లక్షలసి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ**

**- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**





పులివెందుల కదిలించే వార్త జూన్ 3

ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన నియోజకవర్గ పరిధిలోని 17 మంది లబ్ధిదారులకు రూ. 14,59,279/- (పద్నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల రెండు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు) విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారి ఇంటి వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం అందించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తమ కష్టకాలంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయాన్ని, నేరుగా తమ చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జర్మనీకి ప్రతినిధుల బృందం సహజ వ్యవసాయ క్షేత్రాల సందర్శన





లింగాల కదిలించే వార్త జూన్ 3

జర్మనీకి చెందినగిజ్ ప్రతినిధుల బృందం సహజ వ్యవసాయ క్షేత్రాల సందర్శనపులివెందుల లోని ఇగ్లర్ల్ ఐజి కార్ల ప్రాంగణంలో రైతు సాధికార సంస్థ రైస్ ఆధ్వర్యంలో మూడవ తేదీ బుధవారం జర్మనీకి చెందిన గిజ్ జర్మన్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ కార్పొరేషన్ ప్రతినిధుల బృందం సహజ వ్యవసాయ కార్యక్రమాలపై క్షేత్రస్థాయి అధ్యయన సందర్శన నిర్వహించింది. ఈ బృందంలో గిజ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హాన్స్ క్లెయిన్, వ్యవసాయ సలహాదారులు డా. దీపక్ చమోలా, డా. జేగన్ శేఖర్ మరియు శారద పాల్గొన్నారు. సందర్శనలో భాగంగా లింగాల మండలం అంకెవనిపల్లి గ్రామం లో మదన్ మోహన్ రెడ్డి పి ఎమ్ డి ఎస్ పంటను పరిశీలించి రైతులతో చర్చించారు అలాగే అక్కులగారిపల్లె గ్రామంలో రైతు శాస్త్రవేత్త శ్రీ ఉదయ్ కృష్ణారెడ్డి సాగుచేస్తున్న నాలుగేళ్ల పి ఎమ్ డి ఎస్ చీను నిమ్మ తోటను పరిశీలించారు. సహజ వ్యవసాయ విధానంలో ఉద్యాన పంటలు మరియు ఇతర అనుబంధ పంటల సమగ్ర సాగు విధానాలను అధ్యయనం చేశారు. అదేవిధంగా సహజ వ్యవసాయం మరియు సాంప్రదాయ సాగు పద్ధతుల్లో మొక్కజొన్న పంటల తులనాత్మక పరిశీలన నిర్వహించారు. అనంతరం బి ఆర్ సి కేంద్రంలో విత్తన పెల్లెటైజేషన్, ఘనజీవామృతం, ద్రవజీవామృతం తయారీ, పంట ఆరోగ్య అంచనాకు ఉష్ణోగ్రత కొలతలు, బ్రిక్స్ రీడింగ్స్, పెస్టిఫ్లో వినియోగం తదితర అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. పి ఎమ్ డి ఎస్ విత్తన కిట్ల ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. గిజ్ ప్రతినిధులు సహజ వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయ వృద్ధి, నేల ఆరోగ్య పరిరక్షణ, నీటి వినియోగ సామర్థ్య పెంపు మరియు వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయ విధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల అనుభవాలు, క్షేత్రస్థాయి ఆవిష్కరణలు మరియు ర్యితు సాధికార సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రైస్ అధికారులు, వ్యవసాయ నిపుణులు, సహజ వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు. ఐజి కార్ల ఏ ఓ శివా రెడ్డి , జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ ప్రవీణ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి

**- మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి**



పులివెందుల కదిలించే వార్త జూన్ 3 పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలపై అధికారులు చొరవ చూపాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పులివెందుల పట్టణ పరిధిలోని పలు వార్డులలో ప్రజలు అందించిన సమాచారం మేరకు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజుల్ల, వైకాపా పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మరియు ఇతర నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేశారు. వాటిలో భాగంగాస్థానిక యర్రగుడి పల్లి, భాకరా పురం తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ నిరసన కార్యక్రమాలు

**- ప్రజా సమస్యల పరిష్కారం కోసం జూన్ 12వ తేదీ కార్యక్రమాలను విజయవంతం చేయాలి**

**- కూటమి ప్రభుత్వ వెన్నుపోటుకు రెండేళ్లు, నిరసన పోస్టర్ ఆవిష్కరణ**




పులివెందుల కదిలించే వార్త జూన్ 3

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిన వైనం పై వైసీపీ నిర్వహిస్తున్న వెన్నుపోటు కు రెండేళ్లు నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం పులివెందుల లోని స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నందు పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొనగా, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి , పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుదీకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మ రియు వైసీపీ నాయకుల చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు ,ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 'సూపర్ సిక్స్' పేరుతో ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని, మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు ప్రభుత్వ విధానాలతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు అని విమర్శించారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, విద్యుత్ ఛార్జీలు, ఇంధన ధరలు పెరగడంతో సామాన్య ప్రజలపై అదనపు భారం పడిందని పేర్కొన్నారు. ధరల పెరుగుదలతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుండగా, ప్రభుత్వం మాత్రం ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు ప్రస్తుతం అమలు చేస్తున్న పాలనకు ఎలాంటి పొంతన లేదని నాయకులు వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాల అమలులో జాప్యం, అభివృద్ధి పనుల్లో మందగమనం, ఉద్యోగ అవకాశాల కల్పనలో నిర్లక్ష్యం కారణంగా అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ కో ఆప్షన్ చంద్రమౌళి, వైకాపా మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ అధ్యక్షుడు కొంగనపల్లి రవికుమార్, వైసిపి నాయకులు కొంగనపల్లి మురళి, బ్యాటరీ ప్రసాద్, మస్తాన్, రవి, నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల శిక్షణాకేంద్రానికి ఆర్థికసాయం.

**- దేవిరెడ్డి కుటుంబసభ్యుల సేవాస్ఫూర్తి ఆదర్శనీయం**



పులివెందుల కదిలించే వార్త జూన్ 3

ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకులు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి చిన్నకుమారుడు దేవిరెడ్డి యశ్వంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో క్రిస్టియన్ లైన్ వైఎస్ఆర్సిపి నాయకులు అర్కటవేముల డేనియల్ తదితరులు యశ్వంత్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. ఈసందర్భంగా తన జన్మదిన కానుకగా యశ్వశీత్ రెడ్డి వికలాంగుల టైలరింగ్ శిక్షణా కేంద్రానికి అందించిన ఆర్థిక సాయాన్ని డేనియల్ చేతుల మీద టైలరింగ్ శిక్షకులకు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భాన్ని పురస్కరించుకొని చెన్నారెడ్డి కాలనీలోని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న దివ్యాంగుడు ఉత్తమ్ రాజు కు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అర్కటవేముల డేనియల్, మహేష్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, ప్రభుటైలర్స్ యజమాని ప్రభు, టైలరింగ్ ట్రైనింగ్ టీచర్ మల్లీశ్వరి, శివాజీరాజారెడ్డి, జాన్ తిమోతి, కుట్టుశిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుకు బాటలు వేస్తూ పచ్చదనాన్ని పెంపొందిద్దాం

**- హరితాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం**

**- పురపాలక కమిషనర్ ముని కుమార్**



పులివెందుల కదిలించే వార్త జూన్ 3

పులివెందుల మున్సిపల్ కమిషనర్ ముని కుమార్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం హరితాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పులివెందుల మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ పేర్కొన్నారు. బుధవారం పత్రికలకు అందించిన సమాచారం మేరకు భావితరాల భవిష్యత్తుకు బాటలు వేస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమానికి సంబంధించి పులివెందుల పురపాలక సంఘం నందు జూన్ 5వ తేదీ ఉదయము 9 గంటలకు రాజీవ్ కాలనీ వార్డు సచివాలయ పరిధిలో గల నాట్ బిల్డింగ్ మరియు విపస్యన ధ్యాన మందిరం కు వెళ్ళు రహదారి నందు మొక్కలు నాకే కార్యక్రమాలను నిర్వహించదలచిన నేపథ్యంలో ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని చెట్టు నాటే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు

# గాయపడ్డ బాధితుడికి మనోహర్ రెడ్డి పరామర్శ



పులివెందుల కదిలించే వార్త జూన్ 3

పులివెందులలో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న బాధితుడు మౌలానా ను మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పరామర్శించారు. వివరాలలోకి వెళితే బైక్ పై వెళుతున్న మౌలానాను క్యాంపర్ ఢీకొనడం తో తీవ్రంగా గాయపడి భాకరపురం గంగిరెడ్డి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వైఎస్ మనోహర్ రెడ్డి మౌలాను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వైస్ చైర్మన్ హాఫీజుల్ల, వైకాపా పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మరియు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నవ ధాన్యాల సాగుతో భూసారం పెంపు.



సింహాద్రిపురం కదిలించే వార్త జూన్ 3

రైతులు పొలాలను ఖాళీగా ఉంచకుండా నవ ధాన్యాల సాగు చేపట్టాలని ఖజూఎఅట అఖు మేరి అన్నారు. బుధవారం సింహాద్రిపురం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో కలిసి రైతులకు విత్తన గుళికలు చేసే కార్యక్రమం లో ఆమె పాల్గొని సూచనలు ఇచ్చారు. ఏవిధానం వల్ల భూసారం పెరుగుతుందని, ప్రధాన పంటకు ఎరువుల అవసరం ఉందన్నారు. సాగు ఖర్చులు కూడా బాగా తగ్గుతాయాన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ని ఆఎతీజూ లతో రైతులకు విత్తనాల గుళికలు చేయించే కార్యక్రమం ప్రారంభించాన్నారు. ప్రస్తుతం ఎలినినో ప్రభావం తో ప్రకృతి వైపరీత్యాలు ఎక్కువ చోటు చేసుకొంటాయిన్నారు. దీని నుండి రైతులు తప్పించుకోవటని కచ్చితంగా విత్తనాలను విత్తనాల గుళికలుగా మార్చి సాగు చేయటం మంచిదన్నారు. ఈ విధంగా సాగు చేయటం వలన వర్షాలు తక్కువైన, అలస్యంగా కురిసిన, ఎలాంటి పురుగులు విత్తనాలను పాడు చేయకుండా 6నెలల కాలం వరకు నిల్వ ఉండి విత్తన మొలక శాతం పెరుగుతుందన్నారు. అలాగే భూసారం పెరగటం, ఇంకా పశువు మేత కూడా లభిస్తుంద్దన్నారు. రైతులందరు ముందుకు వచ్చి ఈ విధానాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జిలు రిబికా, రామకృష్ణ, జయమ్మ, తీంఎ లు, ఆయా గ్రామాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆహారం కోసం ఏ జీవిని చంపకూడదు - అందరూ శాకాహరులుగా మారాలి.

**- శాకాహార ప్రచార యాత్ర**





సింహాద్రిపురం కదిలించే వార్త జూన్ 3

శాకాహారం వైపు మారడం అనేది జీవుల పట్ల కారుణ్యాన్ని, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకమైన నిర్ణయం. జంతు వధను తగ్గించలని,ఆహారం కోసం ఏ జీవిని చంపకూడదు– అందరూ శాకాహరులుగా మారాలని,శాకాహార ప్రచార యాత్ర సింహాద్రిపురంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారంఉభయ తెలుగు రాష్ట్రాల్లో 10 నుండి 15 శాకాహార ధ్యాన ప్రచార రథాలతో 31 రోజులు, రోజుకు 2 నుండి 3 మెగా శాకాహార ప్రచార ర్యాలీలతో సాగుతున్న 'అహింసా ధ్యాన మహాసభలు ప్రభంజన యాత్ర" 4 రోజు ఉదయం బుధవారం సింహాద్రి పురం చేరుకుంది. సింహాద్రి పురం బై పాస్ రోడ్డు నుండి అంగడ్ల బజార్ మీదుగా ఈ శాకాహార ప్రచార యాత్ర సాగింది. ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం ఆహారం కోసం ఏ జీవిని చంపకూడదు.. అందరూ శాకాహరులుగా మారాలి. ఈ యాత్ర లో ఆచార్య శ్రీనివాస్ బృందం, యాగంటి బాలకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమణ రెడ్డి, రమేశ్వర్ రెడ్డి, శివ కేశవ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు

## - ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు



పులివెందుల అర్బన్ కదిలించే వార్త జూన్ 3

పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం,సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీఈ గా బాధ్యతలు చేపట్టిన నాగేంద్ర



పులివెందుల కదిలించే వార్త జూన్ 3

నూతన డిఈగా నాగేంద్ర బుధవారం బాధ్యతలు చేపట్టారు.పులివెందుల పట్టణంలోని స్థానిక డివిజన్ కార్యాలయంలో ఇటీవల విద్యుత్ శాఖ ఆదేశాల ప్రకారం డివిజన్ కార్యాలయంలో పనిచేస్తున్న డి ఈ ప్రసాదు రెడ్డి తిరుపతి కార్పెండెంట్ ఆఫీసుకు బదిలీపై వెళ్లడం జరిగింది. ఆ స్థానంలో వేంపల్లి పట్టణంలో ఏడిగా విధులు నిర్వహిస్తున్న నాగేంద్ర ఇటీవల ప్రమోషన్ పొంది డిఈ గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం నాగేంద్ర మాట్లాడుతూ నాకిచ్చిన ఈ అవకాశాన్ని నిరంతరం విద్యుత్ అధికారులు, విద్యుత్ కార్మికులు, విద్యుత్ వినోదాలందరు కూడా తప్పకుండా న్యాయం చేసే విధంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.అనంతరం విద్యుత్ శాఖ యూనియన్ నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారూ! మీ రెండేళ్ల పాలనలో ఏమున్నది గర్వ కారణం? వైఫల్యాలు తప్ప!

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లె కదిలించే వార్త జూన్ 03: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ప్రచార భేరి మోగించాలని ముఖ్యమంత్రి ప్రకటించడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శించారు. బుధవారం వేంపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూన్ 12తో కూటమి ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తవుతున్నాయని, ఈ కాలంలో జరిగిన పరిపాలనను పరిశీలిస్తే వైఫల్యాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.రాష్ట్ర అప్పులు పెరగడం, పెట్రోల్--డీజిల్ ధరలు అధికంగా ఉండడం, సంక్షేమ పథకాల అమలులో లోపాలు, రైతులు, ఉద్యోగులు, మహిళలు అసంతృప్తితో ఉండడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు.ఆరోగ్యశ్రీ, విద్యా దీవెన పథకాల అమలు సరిగా లేదని, నిరుద్యోగ భృతి, మహిళా సంక్షేమ పథకాలు అమలు కాలేదని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి కూడాబలహీనపడిందన్నారు.ప్రత్యేకహోదా,రాయలసీమ--ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం ఓడరేవు, పోలవరం ప్రాజెక్టు వంటి అంశాల్లో పురోగతి కనిపించడం లేదని విమర్శించారు.కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన ప్రజలకు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని పేర్కొంటూ, ఆత్మస్తుతి, పరనిందలను పక్కన పెట్టి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని తులసి రెడ్డి సూచించారు.

# పదవీ విరమణ పొందిన పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగభూషణ్ రెడ్డికి ఘన సన్మానం.



వేంపల్లె కదిలించే వార్త జూన్ 03పదవీ విరమణ పొందిన పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ) నాగభూషణ్ రెడ్డిని ఆయన నివాసంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాగభూషణ్ రెడ్డి ప్రభుత్వ సేవలో నిజాయితీగా, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఆయనకు పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితం గడవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ సమాజ సేవలో కూడా కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు రామచంద్రా రెడ్డి, మునీర్, ప్రసాద్, అజయ్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏ జి పి లాయర్ రామకృష్ణారెడ్డికి ఘన సన్మానం.



వేంపల్లె కదిలించే వార్తజూన్ 03:

స్థానిక వేంపల్లిలోని దేశం వెంకటసుబ్బారెడ్డి మెడికల్ స్టోర్‌లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ( ఏ జి పి )గా నియమితులైన లాయర్ రామకృష్ణారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేశం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ, రామకృష్ణారెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అలాగే మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి ఏ జి పి పదవికి మరింత వన్నె తీసుకురావాలని అభినందించా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గండి ఆలయ మాజీ చైర్మన్ వెంకటరమణ, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, దేశం పూర్ణచంద్రారెడ్డి, నాగరాజు, ప్రభాకర్ నాయుడు, ఐచర్ రమణ, అమర్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ ఆవోసికే కార్యక్రమం ఘన విజయం



పులివెందుల కదిలించే వార్త జూన్ 03 : రాష్ట్ర ప్రభుత్వం,ఉర్దూ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన "ఉర్దూ ఆవోసికే" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా అమరావతిలో బుధవారం ఘనంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయశాఖ,మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి జనాబ్ ఎన్.ఎం.డి. ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారులు జనాబ్ షరీఫ్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ జనాబ్ హాజీ మహమ్మద్ ఫరూక్ షుబ్లీ,వైస్ చైర్మన్ జనాబ్ పఠాన్ ఖాదర్ ఖాన్,బోర్డు డైరెక్టర్ జనాబ్ మహబూబ్ బాషా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమ విజయానికి కృషి చేసిన వారిని మెమెంటోలతో సత్కరించారు. రాష్ట్రంలో 50 సంవత్సరాల చరిత్రను పూర్తి చేసుకున్న ఉర్దూ అకాడమీ,ఉర్దూ భాషాభివృద్ధి,విద్యార్థుల ప్రోత్సాహం కోసం భవిష్యత్తులో మరిన్ని బృహత్తర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవంలో సుమారు 2,000 మంది విద్యార్థులు,ఉర్దూ భాషా మేధావులు, అధ్యాపకులు, సిబ్బంది,ప్రముఖులు పాల్గొన్నారు. ఉర్దూ భాష పరిరక్షణ,అభివృద్ధి,యువతలో ఉర్దూ పట్ల ఆసక్తి పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# నూతన భవన నిర్మాణం కొరకు ముద్దిగారి బాబురెడ్డి రూ.20 వేల విరాళం



పులివెందుల కదిలించే వార్త జూన్ 3

పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీ వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన భవన సముదాయం నిర్మాణం కోసం వైఎస్సార్‌సీపీ లింగాల మండల కన్వీనర్ ముద్దిగారి బాబురెడ్డి రూ.20 వేల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని వైఎస్సార్‌సీపీ పులివెందుల పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి చేతుల మీదుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజుకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తూ విద్య, వైద్య రంగాలలో ఉచిత కోచింగ్ లు, నేత్ర సేకరణతో పాటు అన్ని సామాజిక సేవా కార్యక్రమాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి స్నేహిత అమృత హస్తం సేవాసమితి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయం పూర్తయితే మరింత విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం కలుగుతుందని అన్నారు.సమాజంలో సేవా భావం కలిగిన ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి భవన నిర్మాణాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాలకు శాశ్వత కేంద్రంగా ఈ భవనం నిలవడంతో పాటు భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడే విధంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు.స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ, భవన నిర్మాణానికి సహకరిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజ హితం కోసం నిర్మిస్తున్న ఈ భవనానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, అందరి ఆశీస్సులు మరియు మద్దతుతో నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు ముద్దిగారి బాబురెడ్డికి కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# డీఎస్సీపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు.

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్.



వేంపల్లెకదిలించ వార్త జూన్ 3 వైసీపీ ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ నియామకాలపై విమర్శలు చేసే అర్హత వైసీపీకి లేదని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ పేర్కొన్నారు.బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో డీఎస్సీ నిర్వహించకపోవడంతో నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు. డీఎస్సీ నిర్వహణపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు సమంజసం కాదని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం డీఎస్సీ నియామక ప్రక్రియను పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహించిందని దాసరి రవిశంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ రెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా నేత ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీకి తాగునీటి సరఫరా.



వేంపల్లె కదిలించే వార్త జూన్ 03 వేంపల్లె మండలంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తెదేపా నేత దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి తక్షణ సహాయం అందించారు. గత మూడు రోజులుగా కాలనీలో తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ విషయాన్ని స్థానికులు దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ బీటెక్ రవి సూచనల మేరకు ఆయన స్పందించారు. తన సొంత ఖర్చులతో 16 ట్యాంకర్ల ద్వారా కాలనీ వాసులకు తాగునీటిని సరఫరా చేశారు.మండు వేసవిలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంపై కాలనీ ప్రజలు దేవర్ల చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు స్పందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. గంగాధర్, అశోక్, మధు,కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో ప్రజలకు వైద్యం చేపట్టాలి.

## - వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త జూన్ 03

వైద్య వృతి చేపట్టిన వైద్యులు సేవా దృక్పథంతో ప్రజలకు వైద్యం చేయాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కిరణ్ చిల్డ్రన్స్ కేర్ ఆసుపత్రిని బుధవారం వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు చెందిన కిరణ్ చిల్డ్రన్స్ ఆసుపత్రిని వేంపల్లెలో ఏర్పాటు చేయడం సంతోషకరమని చెప్పారు. ఆదాయం కోసమే కాకుండా సేవా చేయాలనే లక్ష్యంతో వైద్యులు ముందుకు వెళ్లాలని కోరారు. అనారోగ్య పాలై గతంలో చిన్న పిల్లలకు చూపించుకొనేందుకు దూర ప్రాంతాలకు వెళ్లే వారని చెప్పారు కిరణ్ చిల్డ్రన్స్ కేర్ ఆసుపత్రి రావడంతో ఇక నుంచి అ సమస్యలు లేకుండా పోతాయాని తెలిపారు. ప్రజలకు మంచి సేవా చేసి అభివృద్ధి పథంలో నడవాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి పేద ప్రజలకు సేవా చేయాలని కోరారు. అనంతరం డాక్టర్ సివి. కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కిరణ్ చిల్డ్రన్స్ ఆసుపత్రిలో అన్ని రకాలకు చెందిన డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ జ్వరాలకు వైద్య సేవలు చేయడం జరుగుతుందని తెలిపారు. 24 గంటల పాటు ఆసుపత్రి పని చేస్తుందని తెలిపారు. ఆస్తమా, నెమ్ము, దగ్గు, ఫిట్స్, డయేరియా రోగులకు వైద్యం పరీక్షలు చేయడంతో పాటు పురిటి పిల్లల్లో కామెర్లకు ఫోటో థెరపీ సౌకర్యం ఉందని తెలిపారు. ఎదుగుదల లోపాలతో పాటు పిల్లలకు అన్ని రకాల టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో ప్రజలకు సేవా చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశికళ, భారతి, మిషన్ ధర్మారెడ్డి, రామచంద్రారెడ్డి తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# స్పెషల్ ఆఫీసర్‌కు ఘన సన్మానం.

## - పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి.



వేంపల్లె కదిలించే వార్త జూన్ 03:

ప్రభుత్వం పులివెందుల డివిజన్ అభివృద్ధి అధికారి వెంకట సుబ్బయ్యను వేంపల్లె గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా నియమించిన సందర్భంగా బుధవారం ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు.వేంపల్లె పంచాయతీ కార్యాలయానికి విచ్చేసిన వెంకట సుబ్బయ్యను ఏపీ మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపినాయకులు దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే), యాసిన్, గంగాధర్ రెడ్డి, తాళ్లపల్లి అల్లాఫ్‌లు కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేంపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టడంతో పాటు ప్రజలకు సేవలందించడంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా పనిచేయాలని స్పెషల్ ఆఫీసర్‌ను కోరారు. టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# ఎయిమ్స్ యాప్ పై అవగాహన సదస్సు

**- సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి**

కమలాపురం కదిలించే వార్త జూన్ 3 ఎయిమ్స్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ కార్యక్రమం ఖరీఫ్ సీజన్ 2026 నుండి ప్రారంభించబడుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి తెలియజేశారు. బుధవారం నాడు కమలాపురం మండలం నందు ఎరువుల దుకాణదారులకు మరియు రైతు సేవ కేంద్ర సిబ్బందికీ యూరియా మరియు డిఏపి ఎరువుల పంపిణీ ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా నిర్వహించుటకు అవగాహన సదస్సును సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించినారు. సిఫారసు మేరకు ఎరువులు వాడాలని ఏపీ ఎంసెట్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ ఖరీఫ్ సీజన్ 2025 పంట నమోదు ఆధారంగా పంపిణీ చేయబడుతుందని తెలిపారు. పంట వేసే రైతులకు మాత్రమే ఎరువులు ఇవ్వ బడతాయని. రైతుకి తనకు అవసరమైన మోతాదు మేరకు ఎరువులు మూడు విడతల్లో ఇవ్వడం జరుగుతుంది. ఒక విడత తీసుకున్న తర్వాత రెండో విడతకి 20 రోజులు విరామ సమయాన్ని నిర్ణయించడం జరిగింది. కౌలు రైతులకు కూడా ఈ విధానంలో ఎరువులు ఇవ్వబడతాయని అయితే కవులు కార్డు తప్పనిసరిగా పొంది ఉండాలని తెలియజేశారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా పంట వేసిన ప్రతి ప్రతి రైతుకు ఎరువులు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏవో సరస్వతి, ఎరువుల దుకాణదారులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ అభివృద్ధిపై దృష్టి సారించాలి.

**టీడీపీ నేతలు.-- ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలి.**

**-- స్వచ్ఛ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి.**

వేంపల్లె కదిలించే వార్త జూన్ 03

స్థానిక గ్రామ పంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్, డీడీఓ వెంకట సుబ్బయ్యను టీడీపీ నాయకులు కలిసి పలు స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రామమునిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అధికారులు తక్షణ స్పందన చూపి వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందని, అధికారులు కూడా అదే దిశగా పని చేయాలని కోరారు. ప్రధానంగా పారిశుధ్యం, తాగునీటి సరఫరా అంశాలపై ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. అలాగే గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించే చర్యలు తీసుకుని, వేంపల్లెను స్వచ్ఛ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు నాయకులు--అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో బీటెక్ రవి కృషి కీలకమని పేర్కొంటూ, టీడీపీ కూటమి ప్రభుత్వంతోనే అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, నాయకులు దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే), మొండోడు గౌస్, యాసిన్, డిప్యూటీ ఎంపీడీఓ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు తక్షణం తగ్గించాలి

**- 9న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో**

తిరుపతి రూరల్ కదిలించే వార్త 3 జూన్

తిరుపతిలో కార్యాలయంలోప్రజలు భారీగా తరలిరావాలని వామపక్ష నేతల పిలుపుకేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచి దేశ ప్రజలపై మోయలేని భారం మోపిందని, నిరుపేదలు, చిరు వ్యాపారుల జీవితాలను చిన్నాభిన్నం చేసిందని వామపక్ష పార్టీల నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 9 వామపక్ష పార్టీలు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా జూన్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసనగా 9న ఎక్కడికక్కడ రాస్తారోకోలు నిర్వహించి చేపట్టాలని పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా ఈ నెల 7వ తేది వరకు జరిగే ప్రచార కార్యక్రమాలు, 9న జరిగే రాస్తారోకో విజయవంతం పై బుధవారం తిరుపతి నారాయణపురంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో వామపక్ష నేతలు సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి. వెంకటరత్నం, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, ఎస్ యు సి ఐ (సి) నాయకుడు హరీష్ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ అమెరికా ముందు సాగిలపడి దేశంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలకు కారణమైందని విమర్శించారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగడంతో పేదలు ఏమి కొనలేని పరిస్థితి నెలకొనిందని, చిరు వ్యాపారుల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే పేద, సామాన్యుల జీవితాలు చితికి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. 9వ తేదీన తిరుపతిలో భారీ ఎత్తున రాస్తారోకో కార్యక్రమం జరుగుతుందని ఇందులో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకుడు రాధాకృష్ణ, ఐ ఎఫ్ టి యు నాయకులు జాకీర్, ఇమ్రాన్, ఏఐకేఎంఎస్ నాయకుడు జివిస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ క్లీన్ స్వీప్ తో నగరాన్ని పరిశుభ్రం చేద్దాం.

**- కమిషనర్ ఎఫ్.ఏ.సి. శారదా దేవి.**

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 3 జూన్

తిరుపతిలో భవన్ నగర్ లోప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలందరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎఫ్.ఏ.సి. శారదా దేవి పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా బుధవారం ఉదయం నగరంలోని సుబ్బారెడ్డి నగర్, కొర్లగుంట, భవానీ నగర్, టిటిడి పరిపాలన భవన్ పక్క సందులో పెద్ద మురుగునీటి కాలువలను శుభ్రం చేసే ప్రక్రియను మాజీ డిప్యూటీ మేయర్ ఆర్. సి. మునికృష్ణ తో కలసి పరిశీలించారు. ప్రభుత్వం ఒక నెల రోజుల పాటు చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ ద్వారా అన్ని మున్సిపాలిటీ ల్లో చెత్తను శుభ్రం చేసి పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుంటుందని తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమం లో పాల్గొని మన ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. నగరంలోని కాలువల్లో చెత్త వేయడం వలన అవి అక్కడే ఆగిపోయి దోమలకు ఆవాసంగా మారుతుందని తెలిపారు. ఆ దోమల వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి రోగాలు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఇటువంటి కార్యక్తమాల వలన ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లలిత, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, స్వర్ణ వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎంఆర్ పల్లి స్మశాన వాటికను అన్నివిధాలా అభివృద్ధి చేస్తాం

**- తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు**

తిరుపతి రూరల్ కదిలించే వార్త 3 జూన్

తిరుపతిలో ఎంఆర్ పల్లి పల్లి స్మశాన వాటికను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్థానికుల పిర్యాదు మేరకు కమిషనర్ శారదా దేవి, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి బుధవారం ఉదయం ఎమ్మెల్యే స్మశాన వాటికను పరిశీలించారు. అలాగే ఎస్పిడిసిఎల్ కు ఎంత స్థలం ఉందో సర్వే మిగిలిన స్థలంలో స్థానికుల కోరిక మేరకు స్మశాన వాటికను అభివృద్ధి చేసేందుకు కలెక్టర్ అంగీకరించినట్లు ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ ఎంఆర్ పల్లి స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. గతంలోనే స్మశాన వాటిక అభివృద్ధికి అనుమతులు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ సూచన మేరకు కర్మ క్రియలు సాఫీగా నిర్వహించుకునేందుకు అవసరమైన ప్రత్యేక హాలు, బోర్, నీటి టాంకర్ ని ఏర్పాటు చేస్తామన్నారు. స్థానికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశాన వాటికలో మెరుగైన మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్,.డిఈ. మహేష్, సర్వేయర్ కోటేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ పీజీ సెట్‌లో మెరిసిన వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆణిముత్యాలు.



వేంపల్లె కదిలించే వార్త జూన్ 03

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏపీ పీజీ సెట్‌లో రాష్ట్ర స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి కళాశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషశ్రీ తెలిపిన వివరాల ప్రకారం కంప్యూటర్ సైన్స్ విభాగంలో విద్యార్థిని జి. గౌతమి రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ ర్యాంక్ సాధించింది. అలాగే రసాయన శాస్త్ర విభాగంలో పి. లక్ష్మీదేవి 36వ ర్యాంక్, కే. నవ్యశ్రీ 67వ ర్యాంక్ సాధించి కళాశాల ప్రతిష్ఠను పెంచారు. అదేవిధంగా 100 నుంచి 1200లోపు ర్యాంకులను మరో 12 మంది విద్యార్థులు సాధించడం విశేషం. ఇక ఏపీ ఈడీసెట్‌లో వి. కులవర్ధన్ 1681వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

# ఏ జి పి లాయర్ రామకృష్ణారెడ్డికి ఘన సన్మానం.



వేంపల్లె కదిలించే వార్త జూన్ 03:

స్థానిక వేంపల్లిలోని దేశం వెంకటసుబ్బారెడ్డి మెడికల్ స్టోర్‌లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ( ఏ జి పి )గా నియమితులైన లాయర్ రామకృష్ణారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేశం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ, రామకృష్ణారెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అలాగే మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి ఏ జి పి పదవికి మరింత వన్నె తీసుకురావాలని అభినందించా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గండి ఆలయ మాజీ చైర్మన్ వెంకటరమణ, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, దేశం పూర్ణచంద్రారెడ్డి, నాగరాజు, ప్రభాకర్ నాయుడు, ఐచర్ రమణ, అమర్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈడిగపల్లెలో ఘనంగా ఉరుసు మహోత్సవం



కమలాపురం కదిలించే వార్త (జూన్ 03)

మండల పరిధిలోని పెద్దచెప్పలి పంచాయతీ ఈడిగపల్లెలో వెలసిన శ్రీ హజరత్ సయ్యద్ హైదర్ వలీ చిష్టివుల్ ఖాద్రి రహమతుల్లా అలై ఖుద్దన సిర్రహుం వార్ల ఉర్సు మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మంగళవారం పెద్దచెప్పలిలోని ఉరుసు ఇంటి నుంచి ఉరుసు మచ్చ మహోత్సవానికి ప్రత్యేక చాందినీలో ఏర్పాటు చేసి ఊరేగింపుగా ఈడిగపల్లెలోని దర్గాకు తీసుకువచ్చారు. ఊరేగింపులో బాణా సంచా కాల్చుతూ డప్పు వాయిద్యాల నడుమ యువత వివిధ రకాల నృత్యాలు నిర్వహించారు. ఉరుసు మహోత్సవం దర్గా చేరుకున్న అనంతరం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో స్వామి వారి మజార్లపై ఎక్కించారు.. రాత్రి అన్నదానం నిర్వహించారు. ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాత్రి ప్రముఖ ఖవ్వాల మధ్య ఖవ్వాలీ పోటీ నిర్వహించారు ఈ కార్యక్రమంలోభక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నీర్జా గారి అమీర్ , హిమాం, చాంద్ భాషా, నామాల రఘు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## టిటిడి ఆధ్వర్యంలో ఎస్వీ ప్రాచ్య కళాశాలలో ప్రవేశాల సందడి

**- సంస్కృతం, తెలుగు, హిందీ, టూరిజం కోర్సుల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం**

తిరుపతి కదిలించే వార్త జూన్ 3

తిరుపతిలో నిర్వహించబడుతున్న శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. భారతీయ సంస్కృతి, సాహిత్యం, భాషా వైభవాన్ని అభ్యసించాలనుకునే విద్యార్థులకు ఇది ఒక సువర్ణావకాశమని కళాశాల యాజమాన్యం తెలిపింది. బి.ఏ. (ఓ.ఎల్.) డిగ్రీ కోర్సులో తెలుగు, సంస్కృతం, హిందీ, టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ విభాగాలలో ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాలు పొందవచ్చు. అలాగే ప్రీ-డిగ్రీ (ఇంటర్‌మీడియట్‌కు సమానం) కోర్సులో సంస్కృతం, తెలుగు, హిందీ విభాగాలలో కూడా అడ్మిషన్లు జరుగనున్నాయి.

### ఉచిత హాస్టల్, భోజన సదుపాయాలు


ప్రవేశం పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరుగా ఉచిత హాస్టల్ సదుపాయం కల్పించబడుతుంది. అదనంగా ఉచిత భోజన వసతి కూడా అందుబాటులో ఉంటుంది.

అర్హతలురెండేళ్ల ప్రీ–డిగ్రీ కోర్సులకు 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగి, ఎస్ఎస్సీ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన విద్యార్థులు అర్హులు. మూడేళ్ల డిగ్రీ కోర్సులకు 21 సంవత్సరాల లోపు వయస్సు కలిగి, ప్రీ–డిగ్రీ, ఇంటర్‌మీడియట్ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు.

### దరఖాస్తుల సమర్పణ

జూన్ 17, 2026 నుండి సంబంధిత విద్యార్హతల ధ్రువపత్రాలతో కళాశాలలో నేరుగా ప్రవేశాలు పొందవచ్చు. కె.టి. రోడ్డులోని ఎస్వీ ప్రాచ్య కళాశాల కార్యాలయంలో రూ.25 చెల్లించి దరఖాస్తు ఫారాలు పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను జూలై 31, 2026 లోపు సమర్పించాలి. మరిన్ని వివరాలకు 9848642346, 6281894208 నంబర్లలో సంప్రదించవచ్చని కళాశాల అధికారులు తెలిపారు.

# కమల్ అమృత్ వాణి-155



పుస్తకప్రియతా నిత్యం జ్ఞానవృద్ధిప్రదాయినీ ।
పఠనాభ్యాసహీనస్య బుద్ధిః స్థగితతాం వ్రజేత్ ॥
తాత్పర్యం.

పుస్తకాలు జ్ఞానానికి నిలయాలు.చదివే అలవాటు మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది.ప్రతి పుస్తకం ఒక కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది.పఠనం ఆలోచనా శక్తిని పెంచుతుంది.వివేకాన్ని విస్తరిస్తుంది.జ్ఞానం జీవితాన్ని ప్రకాశవంతం చేస్తుంది.చదువు ఎప్పటికీ ముగియని యాత్ర.

పుస్తక స్నేహమే జ్ఞాన సంపద.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## ప్రకాశం జిల్లా దోర్నాల నుంచి శ్రీశైలం వరకు రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కేంద్ర అటవీ పర్యావరణ వాతావరణ మంత్రి భూపేంద్ర యాదవ్ కి లేఖ

### - రాయలసీమ రాష్ట్ర సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి



కడప జూన్ 3 కదిలించే వార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా దోర్నాల నుంచి శ్రీశైలం వరకు రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణానికి అటవీఅనుమతులు మంజూరు చేయవలసినదిగా కోరుతూ కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మంత్రి భూపేంద్ర యాదవ్ కి రాయలసీమ రాష్ట్ర సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులుడా.కుంచం వెంకటసుబ్బారెడ్డి లేఖ లో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని భక్తులు, ప్రజల తరపున నమస్కరించి తెలుపుకుంటున్నవిషయమేమనగా, ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లా (అప్పటి కర్నూలు జిల్లా)లోని నల్లమల్ల అడవులలో,కృష్ణా నదీ తీరాన వెలసిన శ్రీశైలం హిందూ మతంలో అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రంగావాసికెక్కినది. ఇది ద్వాదశ జ్యోతిర్లింగాలలో మొట్టమొదటిదియే కాకుండా అష్టాదశ పీఠాలలోఒకటైన భ్రమరాంబికా దేవి కొలువైన దివ్య పుణ్యక్షేత్రం. స్కంద పురాణం ప్రకారం శ్రీశైల క్షేత్రంశివ–శక్తుల సమ్మేళనం అయినందున యీ క్షేత్రాన్ని దర్శించడం వలన సకల పాపాలు హరిస్తాయని,ఈ కార్తీక మాసంలో ఇక్కడ పరమేశ్వరున్ని దర్శించుకుంటే వేయి యజ్ఞాలు చేసిన ఫలితం దక్కుతుందనిభక్తుల విశ్వాసం.అత్యంత ప్రాచీనమైన ప్రముఖమైన జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం క్షేత్రానికిచేరుకోవడానికి ప్రకాశం జిల్లా దోర్నాల నుంచి శ్రీశైలం వరకు అటవీ ప్రాంతంలో ప్రస్తుతం వున్న ఘాట్ రోడ్ చాలా యిరుకుగా, మలుపులతో నిండి వుండడంతో భక్తులు తీవ్రమైన యిబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేశంలో వివిధ ప్రాంతాల నుండియే గాక విదేశాల నుంచి కూడా ప్రతిరోజువేలాది మంది భక్తులు శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొనుటకు తరలి వస్తుంటారు. పండుగలు, పర్వదినాలలో, సెలవు దినాలలో వాహనాల రద్దీ విపరీతంగాపెరిగి ప్రయాణం అత్యంత క్లిష్టతరంగా మారుచున్నది. ఈ ఘాట్ రోడ్ అటవీ ప్రాంతం గుండా వెళ్ళడం వలన రోడ్డు విస్తరణ, ఆధునీకరణ పనులు తగిన విధంగా జరగడం లేదు. పలు ప్రమాదకర మలుపులు, ఎత్తైన లోయలు వున్నందున, ఒకేసారి రెండు భారీ వాహనాలు సురక్షితంగా దాటలేని పరిస్థితుల కారణంగా భక్తుల ప్రాణాలకు ముప్పుగా మారుతూ, తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ ప్రజలు మరియు భక్తులు ప్రాణనష్టం, ఆస్తినష్టం చవిసూస్తున్నారు. అత్యవసరపరిస్థితులలో అంబులెన్సు అగ్నిమాపస వాహనాలు కూడా సకాలంలో చేరుకోలేకపోతున్నాయి.శ్రీశైలం దేవస్థానం భారతదేశంలో అత్యంత ప్రాచీనమైనందున ప్రతి సంవత్సరం భక్తులతాకిడి పెరుగుతుండడంతో రవాణా సౌకర్యం మెరుగుపరచడం అత్యవసరంగా వున్నది. ఈ సమస్యఅధిగమించాలంటే ప్రకాశం జిల్లా దోర్నాల నుండి శ్రీశైలం వరకు రెండవ ఘాట్ రోడ్ నిర్మాణంజరిగితే భక్తుల రాకపోకలు, సులభతరం అవడంతోపాటు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశంవున్నది. అత్యవసర సేవలు వేగంగా అందుబాటులోకి రావడంతో ప్రాణ నష్టంఆస్తినష్టం కాకుండా కరక్షించవచ్చు.రెండప ఘాట్ రోడ్ నిర్మాణం వల్ల శ్రీశైలం ప్రాంతంలో పర్యాటకాభివృద్ధి, స్థానిక ఉపాధి అవకాశాలు, ఆర్థికాభివృద్ధి పెరగడం వలన ప్రభుత్వ ఆదాయం పెరగడంతోపాటు ప్రాంతీయఅభివృద్ధికి కూడా దోహద పడుతుంది. భక్తుల, ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకితీసుకొని, పర్యావరణ పరిరక్షణకు భంగం వాటిల్లకుండా ఆధునిక సాంకేతిక ప్రమాణాలతో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టవచ్చు. అటవీ సంపదకు కనిష్ట నష్టం కలిగే విధంగా ప్రత్యామ్నాయ వనరూపణకార్యక్రమాలు కూడా అమలు చేయవచ్చును.కావున ప్రకాశం జిల్లా దోర్నాల నుండి శ్రీశైలం వరకు రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణానికిఅవసరమైన అటవీ అనుమతులు క్లియరెన్సును యుద్ధప్రాతిపదికన మంజూరు చేసి కోట్లాదిమంది భక్తులకు, ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించవలసినదిగా మనవిచేసుకుంటున్నాను. తమరు యీ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి, తగిన ఆదేశాలు జారీ చేస్తారని ఆశిస్తూవున్నాను.

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

### - డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి






అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, జూన్ 03 :

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఈనెల 28వ తేదీన జరుగు పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఈ.బీ దేవి మాట్లాడుతూ భారతదేశంలో 2011 నుండి జీరో పోలియో కేసులు నమోదు అయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యలో భాగంగా నిపుణుల యొక్క అభిప్రాయం ప్రకారం పల్స్ పోలియో కార్యక్రమం దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని , అందులో భాగంగా ఈ నెల 28 వ తేదీన పోలియో కేంద్రాల్లో అలాగే మరుసటి రోజులు 29 మరియు 30 వ తేదీల్లో ఆరోగ్య సిబ్బందికి నిర్దేశించిన గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి 0నుండి 5 సంవత్సరాల పిల్లల అందరికీ కూడా పోలియో చుక్కలు అందించాలని ఆదేశించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల క్షేత్రస్థాయి సిబ్బంది అయినటువంటి ాచీవీ మరియు ఆశా వర్కర్ల కు, పోలియో కేంద్రం సూపర్వైజర్ల కు పోలియో కార్యక్రమం పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం వైద్యాధికారులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇూమీూ డాక్టర్. శ్రీనివాసులు రెడ్డి, ాా మొహమ్మద్ రఫీ, వ్యాక్సిన్ సూపర్వైజర్ శ్యామ్యూల్, విజయ్ పాల్గొన్నారు.

# చంద్రప్రభపై నవనీత కృష్ణునిగా భక్తులను మురిపించిన కల్యాణ శ్రీనివాసుడు

### - చంద్రకాంతుల మధ్య శాంతి, సౌభాగ్యాలను ప్రసాదించిన దివ్య దర్శనం





తిరుపతి రూరల్ కదిలించే వార్త జోన్ జూన్ 3

నగిరి నియోజవర్గంలోనారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడవ రోజు బుధవారం రాత్రి నిర్వహించిన చంద్రప్రభ వాహనసేవ భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. నవనీత కృష్ణుడు అలంకారంలో చంద్రప్రభ వాహనంపై ఊరేగిన స్వామివారు భక్తులకు దివ్య దర్శనమిచ్చి అనుగ్రహించారు. చంద్రుని శీతల కిరణాలవలె ప్రశాంతమైన తేజస్సుతో వెలుగొందిన స్వామివారి రూపాన్ని దర్శించిన భక్తులు భక్తి పారవశ్యంతో గోవింద నామస్మరణలు చేస్తూ ఆనందభాష్పాలతో స్వామివారిని సేవించారు.గోవింద నామస్మరణలతో మార్మోగిన నారాయణవనంస్వామివారి విహార మార్గమంతా భక్తజన సందోహంతో కళకళలాడింది. అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ భక్తులు "గోవిందా... గోవిందా..." నినాదాలతో ఆలయ పరిసరాలను మార్మోగించారు. కోలాటాలు, చెక్కభజనలు, మంగళవాయిద్యాలు, భక్తి గీతాలతో ఉత్సవాలకు అపూర్వ శోభ చేకూరింది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.చంద్రప్రభ వాహన సేవ విశిష్టతసనాతన ధర్మంలో చంద్రుడు శాంతి, సౌభాగ్యం, ఆనందం, పుష్టి ప్రసాదించే దేవతగా భావించబడతాడు. భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ నక్షత్ర సమూహాలలో తనను చంద్రునిగా అభివర్ణించారు. సమస్త జీవజాలానికి పోషకుడైన చంద్రుడు ఔషధీశుడిగా, సస్యకారకుడిగా పూజించబడతాడు.చంద్రుని చల్లదనం, ప్రశాంతత, ఆనందాన్ని భక్తులకు ప్రసాదించాలనే సంకల్పంతోనే స్వామివారు చంద్రప్రభ వాహనంపై దర్శనమిస్తారని ఆగమ శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఈ సేవను దర్శించడం ద్వారా మనశ్శాంతి, సౌభాగ్యం, శుభసంకల్పాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం.భక్తి కోలాహలంలో దివ్య వాహనసేవవాహనసేవకు ముందుగా గజరాజుల శోభాయాత్ర విశేష ఆకర్షణగా నిలిచింది. అనంతరం భక్తజన బృందాలు కోలాటాలు, చెక్కభజనలతో స్వామివారిని కీర్తించగా, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ దివ్యోత్సవం భక్తులను ఆధ్యాత్మిక లోకంలో విహరింపజేసింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు.జూన్ 04న రథోత్సవం -- శ్రీనివాస కల్యాణ మహోత్సవంవార్షిక బ్రహ్మోత్సవాలలో అత్యంత వైభవోపేత ఘట్టమైన రథోత్సవం జూన్ 04న ఉదయం 7.45 గంటలకు నిర్వహించనున్నారు. అనంతరం రాత్రి 7 గంటలకు అశ్వవాహన సేవ, రాత్రి 8.30 గంటలకు శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరగనున్నాయి.శ్రీవారి కల్యాణోత్సవంలో రూ.1,000 చెల్లించి ఇద్దరు భక్తులు పాల్గొనవచ్చు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, చెంగల్‌రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు తిరుపతిలో ఘన వీడ్కోలు. బిజెపి నాయకులు



తిరుపతి రూరల్ కదిలించే వార్త జూన్ 3 తిరుపతిజిల్లా పర్యటనను విజయవంతంగా ముగించుకుని హౌరా ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ కు బుధవారం సాయంత్రం తిరుపతి రైల్వే స్టేషన్‌లో పార్టీ నాయకులు ఘన వీడ్కోలు పలికారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యుడు గుండాల గోపినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మాధవ్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాధవ్, కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర పథకాల వల్ల లబ్ధి పొందుతున్న వర్గాలను మరింతగా చేరుకోవడంతో పాటు, వాటి ప్రయోజనాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్రంలో పార్టీ విస్తరణకు ఇదే సరైన సమయమని పేర్కొన్న ఆయన, ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేయాలని ఆదేశించారు. రానున్న రాజకీయ పరిణామాలు, ఎన్నికల నేపథ్యంలో బీజేపీని ప్రజల్లో మరింత బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తొండం నాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వరప్రసాద్, పురుషోత్తమ నాయుడు, నరేష్ కుమార్ రెడ్డి, బాబు, మల్లారపు రవి, వేదవతి రాయల్, తేజవతి, డాక్టర్ శ్రీధర్, శుసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సెస్ క్రౌన్ ఆఫ్ రాయలసీమ 2026 విజేతగా - శ్రీనారెడ్డి ప్రతిభా

### - వల్లూరు యువతికి ఘన సత్కారం

### - ఫర్నిచర్ బహుమతితో అచ్చు ఫర్నిచర్ అభినందనలు..



కడప జూన్. 3 కదిలించే వార్త కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన కడప జిల్లా యువతి గుమ్మ శ్రీనారెడ్డి మరోసారి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల కడప నగరంలోని విష్ణుప్రియ కన్వెన్షన్‌లో సినీ దర్శకుడు భరత్ సమక్షంలో నిర్వహించిన క్రౌన్ ఆఫ్ రాయలసీమ – 2026 అందాల పోటీల్లో ప్రిన్సెస్ క్రౌన్ ఆఫ్ రాయలసీమ – 2026 విజేతగా నిలిచిన శ్రీనారెడ్డిని అచ్చు ఫర్నిచర్ ప్రతినిధులు బుధవారం ఘనంగా సత్కరించారు, ప్రకాశ్ నగర్‌కు చెందిన ఎన్‌కే సెలబ్రిటీ లుక్స్ నిర్వాహకురాలు డాక్టర్ నీహారిక, గృహలక్ష్మి హోమ్ ఫుడ్స్ అధినేత అనిరుద్, లైఫ్ ప్లానర్ ఓబుల్ రెడ్డి, అచ్చు ఫర్నిచర్, మేడా హైట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి, ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచిన వల్లూరు మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుమ్మ శ్రీనారెడ్డి జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా అచ్చు ఫర్నిచర్ ప్రతినిధులు శ్రీనారెడ్డిని ప్రత్యేకంగా కలిసి అభినందించి, ఫర్నిచర్‌ను బహుమతిగా అందజేశారు. ఆమె సాధించిన విజయం కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా గ్రామీణ ప్రాంతాల యువతులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీనారెడ్డి చూపిన కృషి, పట్టుదల, అంకితభావం అభినందనీయమని కొనియాడారు. లక్ష్యాన్ని చేరుకోవాలనే తపనతో ఆమె సాధించిన ఈ విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మన జిల్లా యువతిగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం ఆనందదాయకమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆమెను ఘనంగా సన్మానించారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు " పోస్టర్ ఆవిష్కరణ..

### - కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ ఆగ్రహం....



కడప జూన్ 3 కదిలించే వార్త

చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ను , కూటం ప్రభుత్వం పై వైఎస్ఆర్సిపి సీఈసీ సభ్యులు కే సురేష్ బాబు ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి సిఇసి సభ్యులు మాసిమా బాబులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. బుధవారం కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం, కడప నియోజకవర్గ సమన్వయకర్త అంజాద్ బాషా నివాస కార్యాలయంలో 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు' పోస్టర్‌ను సీఈసీ సభ్యుడు కె.సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి ఎస్ఈసి సభ్యులు మాసిమా బాబు వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 'సూపర్ సిక్స్' పేరుతో ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని, మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు ప్రభుత్వ విధానాలతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు అని విమర్శించారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, విద్యుత్ ఛార్జీలు, ఇంధన ధరలు పెరగడంతో సామాన్య ప్రజలపై అదనపు భారం పడిందని పేర్కొన్నారు. ధరల పెరుగుదలతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుండగా, ప్రభుత్వం మాత్రం ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు ప్రస్తుతం అమలు చేస్తున్న పాలనకు ఎలాంటి పొంతన లేదని నాయకులు వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాల అమలులో జాప్యం, అభివృద్ధి పనుల్లో మందగమనం, ఉద్యోగ అవకాశాల కల్పనలో నిర్లక్ష్యం కారణంగా అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు, మాజీ కార్పొరేటర్లు మాజీ కోఆప్షన్ సభ్యులు డివిజన్ ఇన్చార్జీలు జిల్లా, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు ముఖ్య నాయకులు, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

